


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 174 శుక్రవారం 27-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



# డ్రగ్స్ కట్టడికి ఈగల్..

## యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇకపై ఈగల్..

ఎక్కడ గంజాయి పండించినా గద్దలా పట్టేస్తాం

స్కూల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యంపైనా కేసు.. పాఠశాలల్లో మానసిక నిపుణుల్ని నియమించాలి

పాత్రలు కాదు... హీరోల కష్టం ఆదర్శం కావాలి.. క్రీడల్లో రాణించే వారికి రాజకీయాల్లో స్పెషల్ కోటా

డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్.. డ్రగ్స్ తీసుకుంటే సినీ ఇండస్ట్రీ నుంచి బహిష్కరణ: దిల్ రాజు

**హైదరాబాద్, జూన్ 26:** మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులు దాటి లోనికి రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు అవసరమైతే రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాలని పోలీసులకు చెప్పామన్నారు. కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కట్టడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్)ను ఇక నుంచి ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విద్యాసంస్థల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తూ, విక్రయిస్తూ పట్టుబడితే యాజమాన్యాల పైన కూడా కేసులు పెడతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా శిల్పకళా వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన వందల మంది విద్యార్థుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన రాష్ట్రం డ్రగ్స్ మహమ్మారికి బలవుతుండటం ఆలోచించాల్సిన విషయం. ఉద్యమాలకు వేదికైన తెలంగాణ ఇప్పుడు గంజాయికి వేదికైతే మనకు అవమానమో కాదో ఆలోచించాలి. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే ఈ వేదికపై ఉన్నవారమంతా ఈ స్థాయికి చేరుకున్నాం. రామ్ చరణ్ వాళ్ల నాన్న చిరంజీవి కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. కష్టకాలంలో వ్యసనాలకు బానిసలు కాలేదు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి వర్సిటీల వరకు విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారు" అన్నారు. పంజాబ్, హరియాణా ఒకప్పుడు దేశ రక్షణలో ముందు వరుసలో ఉండేవని, ఇప్పుడు అవి డ్రగ్స్‌తో నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా పేరు తెచ్చుకున్న హైదరాబాద్ డ్రగ్స్‌కు హబ్‌గా మారితే మనమంతా విఫలం అయినట్లేనని వ్యాఖ్యానించారు. "సౌత్ కొరియాలో హైదరాబాద్ జనాభా అంత ఉంటుంది.



హైదరాబాద్, జూన్ 26: మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులు దాటి లోనికి రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు అవసరమైతే రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాలని పోలీసులకు చెప్పామన్నారు. కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కట్టడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్)ను ఇక నుంచి ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

# రాజ్యాంగమే అత్యున్నతమైంది..

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్



**ముంబై, జూన్ 26:** దేశంలో తనకు భారత రాజ్యాంగమే అత్యున్నతమైనదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. రాజ్యాంగం కింద మిగిలిన మూడు విభాగాలు పని చేస్తాయని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికులు ఘనంగా సత్కరించారు. అనంతరం జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. కొంత మంది పార్లమెంట్ అత్యున్నతమైనదని చెబుతారని.. ఆ తర్వాతే రాజ్యాంగమని పేర్కొంటారన్నారు. కానీ తనకు మాత్రం రాజ్యాంగమే అత్యున్నతమైనదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కింద శాసన, న్యాయ, కార్యనిర్వాహక వర్గాలు పని చేస్తాయని వివరించారు. వీటిపై నిత్యం చర్చ జరుగుతునే ఉంటుదన్నారు. అయితే పార్లమెంటుకు సవరించే అధికారం ఉందని.. కానీ అది రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని మాత్రం మార్చలేమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలతోపాటు సూత్రాలకు సంరక్షకుడిననే విషయాన్ని న్యాయమూర్తి నిత్యం గుర్తుంచుకోవాలని తెలిపారు. మనకు అధికారం మాత్రమే కాకుండా మనపై బాధ్యత సైతం ఉందన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి సంఘటనలను జస్టిస్ బీఆర్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. చిన్నతనంలో తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నానన్నారు. కానీ తన తండ్రి మాత్రం న్యాయవాది కావాలని.. అందుకోసం న్యాయ శాస్త్రం అభ్యసించాలని సూచించారని చెప్పారు. తన తండ్రి న్యాయవాది కావాలని అనుకున్నారని.. కానీ స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఆయన జైలుకు వెళ్లడంతో.. తన తండ్రి కల నెరవేరలేదని ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్ వివరించారు.

# ఐఎస్ఎస్‌లోకి శుభాన్షు

## ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర



**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు గురువారం సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. వారికి ఐఎస్ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములు సాదరంగా స్వాగతం పలికారు. అంతరిక్షం నుంచి భూమిని చూసే అరుదైన అవకాశం తనకు లభించటంపై శుభాన్షు హర్షం వ్యక్తం చేశారు. తాను ఊహించుకున్న దానికన్నా గొప్పగా ఉందన్నారు. బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయల్దేరిన గ్రేస్.. 28 గంటల అనంతరం గురువారం సాయంత్రం 4.01 గంటలకు ఐఎసఎసను చేరుకుంది. ఆ తర్వాత ఐఎసఎస్‌తో 12 జతల హుక్స్ ద్వారా అనుసంధానమయ్యే ప్రక్రియ మొదలైంది. ఐఎస్ఎస్‌కు గ్రేస్‌కు మధ్య సమాచార, విద్యుత్ లింకులు విజయవంతంగా ఏర్పాటయ్యాయి. దీనికి రెండు గంటల సమయం పట్టింది. గ్రేస్‌లోని వ్యోమగాములు నలుగురు ఐఎసఎసలోకి వెళ్లారు. తద్వారా ఐఎసఎసలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు.

# కంచ గచ్చిబౌలి భూముల రుణాలపై సెబీకి హరీశ్‌రావు ఫిర్యాదు



**హైదరాబాద్, జూన్ 26 :** కంచ గచ్చిబౌలి భూములను తనఖా పెట్టి టీజీఐఐసీ ద్వారా రూ.10 వేల కోట్ల అప్పు తీసుకున్న విషయంలో తెలంగాణ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందంటూ సెబీ ఛైర్మన్‌కు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు, ఆధారాలతో ఆయన సెబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక కమిటీ ఈ భూమిని అటవీ భూమిగా గుర్తించిందని, అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసిన అధికారులను జైలుకు పంపుతామని ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. ఆ వాస్తవాలను దాచి అటవీ భూమిని తాకట్టు పెట్టి రుణాలు సమీకరించడం సెబీ నిబంధనలకు విరుద్ధమన్నారు. రుణ సేకరణ కోసం మధ్యవర్తులకు రూ.169.83 కోట్లు బ్రోకరేజ్ చెల్లించిందని పేర్కొన్నారు. అడ్డదారుల్లో రుణాలు పొందిన ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని సెబీని కోరారు. సెబీ నిబంధనలకు సంబంధించి 8 ఉల్లంఘనలకు తెలంగాణ ప్రభుత్వం పాల్పడిందని లేఖలో వివరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలి

ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

పోలీసులే ట్యాప్ చేసి.. వాళ్లే విచారణ చేస్తారా?

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 26 : ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి చాటుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలని పదే పదే కోరారని.. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రేవంత్ బీఆర్ఎసతో కుమ్మక్కు కాకపోతే ఆ కేసును వెంటనే సీబీఐకి ఇవ్వాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో బీజేపీ తరపున హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులే ఫోన్ ట్యాపింగ్ చేశారని, ఇప్పుడు వారి చేతనే విచారణ ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ జిల్లా రైతుల దశాబ్దాల కల అని, కాంగ్రెస్ హయాంలో ఆ డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డును ప్రారంభించేందుకు 29న కేంద్ర మంత్రులు అమిత్ షా, పీయూష్ గోయల్ వస్తున్నారని తెలిపారు. అదే రోజు డీఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరంలోని బైపాసరోడ్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ డే ఫొటో ఎగ్జిబిషన్‌ను కిషన్ రెడ్డి తిలకించారు. కాగా, నిజామాబాద్‌లోని ఆర్యనగర్‌లో ఏర్పాటు చేయనున్న పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కిషన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రారంభోత్సవానికి త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించనున్న రైతు సమ్మేళన సభ ప్రాంగణాన్ని పరిశీలించారు.

**ఇందిర పేరు పెట్టినా.. ఇళ్లకు నిధులిస్తాం: ఎంపీ ఈటల**



ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో ఇళ్లు నిర్మించినా కేంద్రం వాటికి ఇచ్చే నిధులను ఆపబోదని ఎంపీ ఈటల తెలిపారు. పేదలకు గూడు నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. గరీబోళ్లకు రేషన్ బియ్యం కూడా కేంద్రమే ఇస్తోందని అన్నారు. ఎమర్జెన్సీ డే సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఈటల పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని నాటి ప్రధాని ఇందిరాగాంధీ అపహాస్యం చేశారని, నేడు కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పుస్తకాలను పట్టుకుని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

# నకిలీ విత్తనాలు ఎరువులు నరికట్టాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం డీమాండ్ - జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్




**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 26:** అఖిల భారత రైతు కూలీ సంఘం డోర్నకల్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు ఎరువులు అరికట్టాలని రైతులందరికీ నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని ఈరోజు డోర్నకల్ మండల కేంద్రంలో కళాకా రులతో భారీ ర్యాలీ నిర్వహించి తాహ సిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనం తరం తహసిల్దారు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం కార్యక్ర మాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకు పోతున్నదని అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ యాస వెంకటనారాయణ జిల్లా నాయకులు కామ్రేడ్ కర్ణ చిలుకా రెడ్డి నున్న ఉపేందర్ నాకు బండి భాస్కర్, గుండు నాగయ్య మాలోత్ వీరన్న వెంకటేష్ భాస్కర్ మైలవరపు పెద్ద భాస్కర్ నాగు బండి శంకర్రావు శాతరాజు పల్లి మల్లయ్య యాస భాస్కరరావు తురకరా మల్లయ్య నాయిని ఈరన్న లాలు అఖిల ముత్తయ్య గురవయ్య యేసు నవీను తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 151వ ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి

### సాహు మహారాజ్ ప్రజాస్వామ్యం వాది, సంఘసంస్కర్త

### సామాజిక అధ్యయనం వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 26:** గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య హాజరై పూలమాల అలంకరించి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ సాహూ మహారాజ్ 1874 జూన్ 26న జన్మించారు. మరాఠాల బోంస్లే రాజ్య వంశానికి చెందిన రాజు చత్రపతి రాజర్షి సాహు నాలుగవ రాజర్షి సాహూ మహారాజ్ కొల్లాపూర్ సాహూ అని కూడా పిలుస్తారు. ఆయన భారత రాచరిక రాష్ట్రమైన కొల్లాపూర్ మొదటి మహారాజ్ (1900–1922) చత్రపతి సాహు మహారాజ్ ప్రజాస్వామ్యవాది అయిన సంఘసంస్కర్త అతని పాలనలో నిమ్న కులాలు, కులేతర సమూహాలకు రిజర్వేషన్ వ్యవస్థ కులం మతంతో సంబంధం లేకుండా విద్యకు ప్రాప్యతను విస్తరించడం వంటి ప్రగతిశీల విధానాలను అమలు చేయడం జరిగింది. కళాకారులు దత్తోబ పవార్ డిక్టొభా దాల్వి ద్వారా సాహూ మారాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పరిచయం చేశారు. భీమ్రావు గొప్ప తెలివితేటలు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలు మహారా జును ఆకట్టుకు న్నాయి. ఇద్దరు అనేకసార్లు కలుసు కున్నారు కుల ఆధారిత రిజర్వేషన్ అందించడం ద్వారా కుల విభజన ప్రతికూలతను తొలగిం చడానికి సాధ్యమైన మార్గాలను పరిశీలించారు. వారి అనుబంధం 1922 సాహు మరణించే వరకు కొనసాగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచా బాలయ్య ,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మాలు నాయక్, గోర్ బంజారా రాష్ట్ర అధ్యక్షులు భానోత్ మంగీలాల్ నాయక్, బీరం శ్రీపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, పి సురేందర్ కాంగ్రెస్ మండల నాయకులు, చెంగుడాల వీరస్వామి అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు, ఈసం పాపారావు కళాకారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు




**తొలి సమయం కొడకండ్ల జూన్ 26** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మాదకద్రవ్యరహిత సమాజ స్థాపనకు ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీ కళాశాల నుండి దేవరుప్పుల బస్టాండ్ వరకు చేపట్టారు.బస్టాండ్ వద్ద మానవహారంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్ పాల్గొని,పొగాకు డ్రగ్స్ ఆల్కహాల్ మొదలైన వాటిని యువత ఉల్లాసంగా,ఉత్సాహంగా కోరికతో, ఇతరులు రెచ్చగొట్టడం ద్వారా, ప్రయోగాత్మకంగా, తీసుకోవడం జరుగుతుంది. దీనివల్ల శరీర ఆరోగ్యం,మానసిక ప్రశాంతత కోల్పోవడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యరహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని అన్నారు. మాదకద్రవ్య రహిత అవగాహన కార్యక్రమానికి హాజరై స్థానిక ఏఎస్ఐ టి సదానందం మాట్లాడుతూ యువత ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, గంజాయి ఎక్కువగా దుర్వినియోగం చేస్తున్నారు. దీనివల్ల వారి ఆరోగ్యం క్షీణిస్తుంది. అంతేకాకుండా ఎవరైనా మత్తు పానీయాలు సేవిస్తున్నట్లయితే మాకు సమాచారం అందించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యు.సదయ్య, ఎండి.మసూద్ పాషా,ఎండి గౌస్ పాషా,ఎం ప్రవీణ్ కుమార్,నరేష్,కళాశాల అధ్యాపకులు హరిత కుమారి, భవాని, నరేష్, సైదులు, రవీందర్, ఉదయ్, మహేష్, శ్రీనివాస్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెబాటలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 26** పెద్దవంగర మండలంలోని గంట్లకుంటా గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై, వారి జీవన పరిస్థితులు, అవసరాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. .గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు తాగునీటి సమస్య, పింఛన్లు, రోడ్ల పరిస్థితులు, ఆరోగ్య సదుపాయాలపై తమ అభ్యర్థనలు వివరించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. గంట్లకుంటా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీరు చూపిస్తున్న ఆదరణ, విశ్వాసం నా బాధ్యతను పెంచింది. ఈ గ్రామాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. రహదారులు, నీటి సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రం వంటి మౌలిక వసతులపై కృషి కొనసాగుతుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపిం చుకోవాలి. మనకు అభివృద్ధి కావాలంటే మన పార్టీకి ఓటు వేయాలి. నేడు మీరు చూపిన ప్రేమను రేపు ఓటుగా మార్చాలి. ఈ పల్లెబాట ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదిం చడమే లక్ష్యం .పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మా నాయకత్వం నిరంతరం శ్రమి స్తోంది. ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి పథ ంలో నడవాలి అనేది మా పార్టీ సంకల్పం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సం ఘాలు, యువత, స్థానిక ప్రజలు భారీగా పాల్గొ న్నారు. పల్లెబాట పర్యటన ప్రజల ఉత్సాహంతో విజయవంతంగా ముగిసింది..

## మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ

### తొర్రూరు డి.ఎస్.పి కృష్ణ కిషోర్




**తొలి సమయం తొర్రూరు జూన్ 26** తొర్రూరు డీ ఎస్పీ క్రిష్ణ కిషోర్ యువతకు విజ్ఞప్తి చేశారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలనిఅంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ ని తొర్రూరు డీఎస్పీ కిష్ణ కిషోర్ ప్రారంభించారు ... ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ....యువత మత్తులో చిత్తవుతున్నారని. ..మాదకద్రవ్యాలనువిక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా 1908 గాని పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని మాదకద్రవ్యాల అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన పెంపొందించేందుకు పోలీసులు పలు అవగాహన కర్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఈ ర్యాలీలోసబ్ డివిజన్లోని, సీ.ఐ లు. పోలీస్ సిబ్బంది, పలు శాఖల అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### టీఎన్‌జి ఓ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా

## పమ్మినాగ బ్రహ్మచారి ఎంపిక

### డి ఎ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఒడ్డె శ్రీనివాస్






**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 26:** ఉద్యోగస్తులకు రావాల్సిన డి ఏ, పీ ఆర్ సి హెల్త్ కార్డులను వెంటనే ఇప్పించాలని అదేవిధంగా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఎన్జీవోస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు.. హైదరాబాదులో తెలంగాణ టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎంప్లాయిస్ సమస్యలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు గతంలో ఈసీ మెంబర్ గా ఉన్నటువంటి ఈసీ మెంబర్ గా ఉన్నటువంటి మమ్మీ నాగ బ్రహ్మచారిని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎంపిక చేసారు, ఈ ఎన్నికలో నాగ బ్రహ్మచారిని వొడ్డెబోయిన శ్రీనివాస్ ప్రతిపాదించారు. రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీవా హుస్సేన్ లు రాష్ట్రకార్యవర్గ విస్తరణ చేశారు

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 26** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి, మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి . ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యలు, హామీ ధరల అమలు, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందిఅధికారులను వారు అడిగి తెలుసుకున్న అంశాలు, మండలాల వారీగా రైతుల నమోదు వివరాలు, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు విత్తనాల అందుబాటుపై సమాచారం, అవసరమైన ఎరువుల నిల్వల పరిస్థితి, పంటల ఆధారంగా పరిస్థితి, రైతు మద్దతు ధరల అమలు, గత సీజన్‌లో ఎదురైన సంక్షోభాలు, పరిష్కార చర్యలు, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాల అమలులో ఉన్న లోపాలుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలాలే. ఇక్కడి రైతులు కాలానికి అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబిస్తున్నారు. అందుకే కావాల్సిన వనరులు, సూచనలు, తగిన మద్దతు సరైన సమయంలో అందించాలి. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి. విత్తనాలు, ఎరువులు దొరకడం ఆలస్యం అయితే, సీజన్ పూర్తిగా దెబ్బతింటుంది. ఆ కారణంగా రైతు సంక్షోభానికి గురవుతారు. మీరు వ్యవహరిస్తున్న ప్రతి అంశంలో సమయపాలన చాలా ముఖ్యం. ప్రజాప్రతినిధిగా నేనూ ప్రతీ మండల పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకుంటున్నాను. అధికారుల భాగస్వామ్యంతోనే రైతుల ఆకాంక్షలు నెరవేర్చగలంసమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనులను వివరించారు. ఎమ్మెల్యే సూచనలను గమనిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశం నియోజకవర్గవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది..

# ఘనంగా 151 సాహూ మహారాజ్ జయంతి




**తొలి సమయం హన్మకొండ జూన్ 26:** హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన 151వ జయంతి ఘనంగా జరిగింది. ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ హాజరై మాట్లాడారు. సాహు మహారాజ్ కు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్నందునే రాచరిక పరాయి పాలనలో సామాజిక న్యాయాన్ని అమలు పరిచారని, నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజలను అన్ని రకాలుగా దోపిడీ చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ అసమానతలకు కారకులవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరచిన సామాజిక న్యాయానికి సాహు మహారాజ్ పాలనని, కొల్లాపూర్ సంస్థానంలో సాహు పాలన నుండి ఎన్నో విధానాలను తీసుకొని అంబేద్కర్ రాజ్యాం గంలో పొందుపరచారని అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమ కొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ తొలి రిజర్వేషన్ సృష్టికర్త సాహు మహారాజ్ తన సంస్థా నంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ అందరికీ రిజర్వేషన్లు అందించిన సాహు మహారాజ్ తన పట్టాభిషేకం నాడు జరిగినటువంటి అవమానాన్ని గమనించి ప్రజలంతా స్వాభిమానంతో జీవించే పాలన కోసం ఎన్నో సంస్కరణలు చేశారని, పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ అమలులో భాగంగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సోమ రామమూర్తి , గొల్లపల్లి వీరస్వామి, బుసిగొండ ఓంకార్, చాపర్తి కుమార్ గాడ్గే, పోతరాజు లక్ష్మీనారాయణ, పి వెంకట చారి, సాగంటి మంజుల, సింగారపు అరుణ, తాటికొండ సద్గుణ, దిడ్డి ధనలక్ష్మి, కాసుల సరోజన, సంగాల సురేఖ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం

## అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత

**ొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 26**

మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత అన్నారు. కొత్తగూడెం లో ఉన్న శ్రీ రామచంద్ర ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జూన్ 26, అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగ జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగ ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగ మారిందని ముఖ్యంగ యువత వాటి భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సాహితీ, పావని, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ, డి.రమేష్, వైస్




ప్రిన్సిపల్ డా. ఎం.పూర్ణ, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ చందర్ రావు, డా.ఎన్. శ్రీదేవి, పి. శ్రీనివాసరావు, న్యాయవాదులు ఎండి సాధిక్ పాషా, మారపాక రమేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు

## భద్రాచలం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 26** భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేది లేదని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు .గంజాయి,మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొంతమంది యువత సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఇకపై భద్రాచలం పట్టణంలో పోలీసు వారు అనుమానిత ప్రాంతాల్లో,గంజాయి హాట్స్పాట్స్ గా గుర్తించిన ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.భద్రాచలం మీదుగా వివిధ ప్రాంతాల నుండి ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలి వెళ్లకుండా పగలు,రాత్రి తేడా లేకుండా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నట్లు గానీ,రవాణా చేస్తున్నట్లుగానే సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఇందులో భాగంగానే నిన్న అనగా 25.06.2025 రాత్రి సమయంలో ఏఎస్పీ భద్రాచలం పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**తొలి సమయం వరంగల్ జూన్ 26**

యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని. మత్తు పదార్థాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అంది ంచాల ని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడు తూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిడబ్ల్యూఎంసి కమిషనర్ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు అనంతరం మాదక



ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన :జెబి శౌరి

**తొలిసమయం, కొత్తగూడెం జూన్ 26 :**



కూలీలైన్ లో పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిపై సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల రోడ్డుపై బిక్షాటన చేసే పరిస్థితికి వచ్చిందని తమ భార్యా పిల్లలకి ఒక ముద్ద అన్నం పెట్టుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ కు చిరు వ్యాపారస్తులతో కలిసి టీపీసీసీ సభ్యులు జెబి శౌరి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే దీనికి స్పందించి ఈ సమస్యపై ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అనే విధంగా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి




**తొలిసమయం, కొత్తగూడెం జూన్ 26 :** అంతర్జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని 34 వార్డు కూలీలైన్ లో పారలీగల్ వాలంటరీ అమడగాని రాజకుమారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యలు వాడడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తు డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకాన్ని యువత వ్యతిరేకించాలని డ్రగ్స్కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఆమె తెలిపారు. ఐయామ్ యాంటీ డ్రగ్ అంటూ వాటికి అలవాటైన వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా ఆరోగ్యాలు క్షీణిస్తాయని వీటి వలన ఎంతో మంది యువత వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కాబట్టి విద్యార్థులు యువకులు డ్రగ్స్ గంజాయి మద్యం సిగరెట్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా మీ కుటుంబానికి దేశానికి ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటరీ బి భారతి, గరిగ భాగ్యలక్ష్మి, బస్తి మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో ఘనంగా ఎన్ సీసీ @(NCC A) సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం




**తొలి సమయం వరంగల్ జూన్ 26**

అబ్బని కుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (అగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా ) (10(%ు)దీఅ%) టెన్ టీ బిఎన్ ఎన్ సీసీ వరంగల్ వారు ఉదయం అసెంబ్లీ సమయంలో ముఖ్యఅతిథిగా( టెన్ టీవీ ఏవో) రవి సునిహరే పాల్గొని (%చీజజ%) ఎన్ సీసీ విద్యార్థులకు (%ూ%) ఏ సర్టిఫికెట్స్ తన చేతులు మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రవి సునిహరే ప్రసంగిస్తూ విద్యార్థులు ఎన్సిసిలో చేరడం వలన వారు స్వీయ క్రమశిక్షణ,లీడర్షిప్ క్వాలిటీస్ కలిగి ఉంటారని మరియు జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. వారి జీవితం సాఫీగా సాగుతుందని భవిష్యత్తులో విద్యార్థులు అభివృద్ధి పథంలో ప్రయాణిస్తారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పెచే ని, విద్యార్థులను ఎన్ సీసీ లో చేర్పించినందుకు అభినందించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉత్తమ్ చటర్జీ, ఎన్సిసి ఆఫీసర్ నవీన్ సన్, సెక్షన్ హెడ్ ప్రసన్న బిదురు, అడ్మిన్ ఆఫీస్ మేనేజర్ సాంబ మూర్తి, అన్వర్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు 1200 మంది పాల్గొని విజయవంతం చేశారు.

# భూ సేకరణ, పరిహారం చెల్లింపు, వాటి పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**తొలి సమయం వరంగల్ జూన్ 26**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన భూ సేకరణ, సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులు, వాటి పురోగతి పై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ, ఇప్పటివరకు ఎంత పరిహారం పెండింగ్ లో ఉంది, ఇప్పటి వరకూ ఎంతమంది రైతులకు పరిహారం అందించారు. భూ సేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారి, ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, రైతులకు పరిహారం అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు, ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోలు,తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ,పరకాల ఆర్డీవో లు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, జాతీయ రహదారుల శాఖ అధికారులు,గౌరవెల్లి ప్రాజెక్ట్ అధికారులు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై సమీక్షా సమావేశం**



**తొలి సమయం వరంగల్ జూన్ 26**

హను మకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ సూపరింటెండెంట్ చంద్రమౌళి జిల్లా కలెక్టర్ కు వివరించారు.అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు ఇంకా పెరగాలన్నారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్స్ అందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి,ఏఎస్సీ రఘు చంద్ర రావు, వివిధ మండలాల ఎంఈఓ లు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

## అందరికీ ఆషాఢ బోనాల శుభాకాంక్షలు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూన్ 26**



తెలంగాణలో ఆషాడమాస బోనాలు నేటి నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విభిన్న సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.గోల్కొండ జగదాంబకి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.అన్ని రంగాల్లో రాష్ట్రం పురోగతి సాధించేలా తల్లి దీవెనలు ఉండాలన్నారు.బోనాల ఉత్సవ ఏర్పాట్లు, భక్తుల సదుపాయం కోసం తమ ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ.20 కోట్లు విడుదల చేసిందని వివరించారు.స్థానికంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ,మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ తదితర విభాగాల ఉన్నతాధికారులు సమన్వయంతో పని చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేశారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాఠశాల విద్యార్థుల ప్రతిజ్ఞ!

**మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రగ్ ఫ్రీ ఇండియా లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం**

**తొలిసమయం కొత్తగూడ: జూన్ 26**



మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో డ్రగ్ అబ్యూస్ పై విశేష అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, యాంటీ డ్రగ్ సోల్జర్ డాక్టర్ పులుసం సాంబయ్య హాజరయ్యారు.విద్యార్థులు 'డ్రగ్ ఫ్రీ' ప్లెడ్జ్ తీసుకుంటూ, పోస్టర్లతో, నినాదాలతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా తమ సంకల్పాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు యువతే దేశ భవిష్యత్తని, గంజాయి, టొబాకో, కొకైన్, డ్రగ్ చాకొలెట్స్ వంటి విషపు మార్గాల్లోకి అడుగుపెట్టకూడదని తెలిపారు. మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు.పోలీసు శాఖ, యాంటీ నార్కోటిక్ బ్యూరోలను కలసి పని చేయాలని, డ్రగ్స్ సేవించే లేదా సరఫరా చేసే ఎవరైనా కనిపిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామాల మోహన్, తీగల రమేష్, కల్తీ రాధిక, ఆలూరి శంకర్, సరస్వతి, సీఆర్పి లూనవత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు కావాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ సత్య శారద,డిసిపి అంకిత్ కుమార్ తో కలసి జేండా ఊపి ప్రారంభించిన మేయర్**



**తొలి సమయం వరంగల్ జూన్ 26**

మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని తీర్చిద్దేందుకు కంకణబద్దులు కావాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఎంజీఎం చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ చౌరస్తా వరకు మాదక ద్రవ్య రహిత జిల్లా లక్ష్యంగా నిర్వహించిన అవగాహన ర్యాలీను మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూమాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారుమాదకద్రవ్యాలను తీసుకోక ముందే వాటిని నివారించాలనే స్లోగన్ తో ముందుకెళుతున్నామని, మత్తు వల్ల కలిగే అనర్థాల గురించి చిన్నతనంలోనే పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలల్లో కాలేజీలలో యూనివర్సిటీలలో డ్రగ్స్ నివారణ కమిటీలు వేయాలన్నారు.యువత ఒత్తిడిని అధిగమి ంచడానికి యోగ, శారీరక శ్రమ చేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు కష్టపడి చదివిస్తున్నారని వారి ఆశయాలను నేరవేర్చాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఇతర అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణ, నిబద్ధత పట్టుదలతో జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునని అన్నారు . సమాజంలో ఏ ఒక్కరు డ్రగ్స్ కు బానిస కాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ ఉద్యమంలో యువత సైనికుల్లా ముందుకెళ్లాలని, అధికారులు భాగస్వామ్యులై ఉన్నామని కలెక్టర్ తెలిపారు.డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకు వచ్చి ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ జన్ను శిభారాణి, ట్రైనీ కలెక్టర్లు జయసింహ,హరిప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,జెడ్పి సిఈఓ రామిరెడ్డి,డిఆర్డిఓ కౌసల్యాదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, అధికారులు ,సిడిపిఓలు, పోలీస్ అధికారులు, మెప్మా సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

**9% రిజర్వేషన్లు ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలు రానించాలి**

**ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ.**



**తొలి సమయం, దంతాలపెల్లి జూన్ 26:**

తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ అన్నారు. దంతాలపల్లి మండలం దంతాలపల్లి పట్టణంలో ఎమ్మార్పియెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు సోమారపు. లింగయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కోళ్ల శివ మాదిగ మరియు ఇసినేపల్లి అశోక్ మాదిగ లు పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత ఎమ్మారి ్యయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కే దక్కుతుందని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9% రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు.కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రానించాలి అని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా ఉన్నారని ఉన్నారు.కావున ఎమ్మార్పియస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు .అందులో భాగంగా జూలై 7 న ఎమ్మార్పియస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు.జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పియస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ ఏం యెస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ కొత్తపల్లి మధు మాదిగ యాసరపు. కమలాకర్ మాదిగ శ్యామ్ మాదిగ భార్గవ్ మాదిగ రామకృష్ణ మాదిగ పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూన్ 26**

హనుమకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుం టారని వైద్యాది, కారిని అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు.ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# "స్ఫూర్తిగా, ఉత్సాహం"గా

## అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక నివారణ దినోత్సవ ర్యాలీ

**విద్యార్థులతో ఎస్పీ ఇంట్రాక్షన్ అదుర్స్**

**డ్రగ్స్ రహిత జిల్లాగా నిలుపు దాం! సమాచారం ఇవ్వండి,**

**సైనికుల్లా సహకారం చేయండి, విద్యార్థులకు పిలుపు నిచ్చిన జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్**





**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 26:** అంతర్జాతీయ డ్రగ్స్ నిరోధక నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటల 30 నిమిషాల కోర్టు సెంటర్ నుండి ప్రారంభమై నెహ్రూ సెంటర్ మీదుగా తిరిగి ఎమ్మార్వో సెంటర్కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎక్సైజ్ సూపరెన్టెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మహబూబాబాద్ డిఎస్పి తిరుమలరావు టౌన్ రూరల్ ఎస్సీలు పోలీస్ సిబ్బంది తో పాటు వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ.. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా నిలబెడుదాం అని పిలుపునిచ్చారు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మమేకం అయ్యారు, పిల్లలలో ఒకరిగా అత్యంత చేరువుగా వారితలలో నాలుకలా ప్రేమ, ఆప్యాయతను కనబరుస్తూ స్ఫూర్తి దాయకంగా డ్రగ్స్ నిరోధక ర్యాలీని విజయవంతంగా నిర్వహించడంలో కీలక భూమిక వహించారు..డ్రగ్స్ అంటే సమస్త మానవాళికి ఎంత ప్రమాదం అనే భావనను విద్యార్థుల్లో రేకెత్తించారు.పిల్లల ద్వారా స్వీయ సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత ఆకర్షణ గా నిలిచింది









# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్వయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

**దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి**

**మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి**

**న్యూఢిల్లీ :** ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు.